టెట్ – 2 తెలుగు – మెథడాలజీ

# 3. పాఠ్య ప్రణాళికా రచన - పాఠ్య గ్రంథాలు

1. 'కరికులమ్' అనేది ఏ భాషా పదం?
ఎ) ఇంగ్లీషు బి) గ్రీకు సి) లాటిన్ డి) అరబ్బీ

2. విద్యాసంసంస్థ లోపల, విద్యాసంస్థ బయట జరిగే కార్యకలాపాల సమూహాన్ని ఏమంటారు?
ఎ) పాఠ్య ప్రణాళిక బి) ప్రణాళికా రచన సి) విద్యా ప్రణాళిక డి) ఇవన్నీ

3. ''విద్యార్థి సాధించాల్సిన విద్యా లక్ష్యాలు, లక్ష్యాలు నెరవేరడానికి పాఠశాల నిర్వహించే కార్యకలాపాల సమూహమే విద్యా ప్రణాళిక'' అని అభిప్రాయపడింది?
ఎ) పౌల్ హార్ట్స్ బి) ఫిలిప్స్ టేలర్ సి) క్రో అండ్ క్రో డి) రాస్

4. విద్యార్థికి సంబంధించిన మొత్తం పాఠశాల జీవితాన్ని విద్యా ప్రణాళికగా భావించవచ్చునని అభిప్రాయపడింది?
ఎ) ప్రాథమిక విద్యా కమిషన్ బి) సెకండరీ విద్యా కమిషన్
సి) కొఠారీ విద్యా కమిషన్ డి) జాతీయ విద్యా కమిషన్

5. '1964–66' నాటి విద్యా కమీషన్?
ఎ) కొఠారీ విద్యా కమిషన్ బి) జాతీయ విద్యా కమిషన్
సి) మొదటి రెండు డి) సెకండరీ విద్యా కమిషన్

6. కొఠారీ కమిషన్ బలపరచిన విద్యా సూత్రం?
ఎ) ద్విభాషా సూత్రం బి) మాతృభాషా సూత్రం
సి) జాతీయ భాషా సూత్రం డి) త్రిభాషా సూత్రం

7. 'జాతీయ విద్యా ప్రణాళికా చట్రం' ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1990 బి) 1986 సి) 1988 డి) 1992

8. ''మానవుడి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తియుక్తులను, సామర్థ్యాలను గుర్తించి సమగ్రంగా బహిర్గతమొనరించే సాధనం విద్య'' అన్నది?
ఎ) మహాత్మా గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ సి) రవీంద్రుడు డి) కె. లక్ష్మణరావు

9. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు తెలుగులో బోధనా మాధ్యమంతో ఎప్పటి నుంచి నిర్వహించడం జరిగింది?
ఎ) 1952 ఏప్రిల్ బి) 1954 ఏప్రిల్ సి) 1948 ఏప్రిల్ డి) 1950 ఏప్రిల్

10. కొఠారీ కమిషన్ నివేదికను సమీక్షించిన కమిటీ ఏది?
ఎ) జాతీయ విద్యా కమీషన్ బి) ఈశ్వరభాయి పటేల్ కమిటీ

సి) సెకండరీ విద్యా కమీషన్ డి) ప్రాథమిక విద్యా కమీషన్

11. ఉపాధ్యాయుడి సామర్థ్యం ఏ పథకం వల్ల తెలుస్తుంది?

ఎ) వార్షిక పథకం బి) సమగ్ర పథకం సి) పాఠ్య పుస్తకం డి) ఇవన్నీ

12. బోధనా సోపానాలలో మొదటిది?

ఎ) ప్రవేశం బి) ప్రదర్శనం సి) పునర్విమర్శ డి) ఇంటిపని

13. బోధనా సోపానాలలోని ప్రదర్శనంలోని ఉపసోపానం?

ఎ) పూర్వజ్ఞాన పరిశీలనబి) ఉన్ముఖీకరణ సి) మొదటి రెండు డి) చర్చ

14. తెలుగు భాషలో వాచక శబ్దం మొట్టమొదట ఏ రచనకు వాడారు?

ఎ) తెలుగు వాచకం బి) ఉపవాచకం సి) రాయవాచకం డి) రాయల వాచకం

15. వాచకం ద్వారా సాధించిన నైపుణ్యాలను, లేదా సామర్థ్యాలను ఆధారం చేసుకొని స్వయంగా అధ్యయనం చేయడానికి తోడ్పడే గ్రంథం?

ఎ) అధ్యాపక దర్శిని బి) కృషి పుస్తకం సి) ఉపవాచకం డి) తెలుగు వాచకం

16. విమర్శకు గురైన విశ్వానాథ సత్యనారాయణ గారి పాఠ్యాంశం?

ఎ) రాజు బి) పారిజాతాపహరణం సి) ప్రవరుని స్వగతం డి) ఇవేవీ కాదు

17. భాషకు ప్రాణం వంటిది?

ఎ) జాతీయం బి) నుడికారం సి) మొదటి రెండూ డి) ఛందస్సు

18. విద్యా సంవత్సరంలో నిర్వహించాల్సిన పని దినములు ఎన్ని?

ఎ) 225 బి) 220 సి) 230 డి) 215

19. పాఠ్యపుస్తకం ఏ సైజులో ఉండాలి?

ఎ) 1/6 డమ్మీ సైజు బి) 1/10 డమ్మీ సైజు సి) 1/4 డమ్మీ సైజు డి) 1/8 డమ్మీ సైజు

20. 3, 4 తరగతుల పాఠ్యపుస్తకంలో అక్షరాలు ఎన్న పాయింట్లలో ఉండాలి?

ఎ) 20 పాయిట్లు బి) 16 పాయిట్లు సి) 24 పాయిట్లు డి) 18 పాయిట్లు

21. 10వ తరగతి తెలుగు ప్రస్తుత పాఠ్యప్రణాళికలో కవితకు ఎన్న పంక్తులు ఉండాలని ప్రభుత్వం సూచించింది?

ఎ) 250 బి) 300 సి) 400 డి) 500

22. ఈశ్వర భాయ్ పటేల్ కమిటీ ప్రాథమిక స్థాయి భాషా బోధనకు కేటాయించిన సమయం?

ఎ) 20% బి) 21.8% సి) 24% డి) 25%

23. మన రాష్ట్ర విద్యా ప్రణాళికలో ఉన్నత తరగతుల్లో ప్రథమ భాషకు వారానికి కేటాయించిన పీరియడ్లు ఎన్ని?

ఎ) 9 బి) 8 సి) 6 డి) 7

24. శిక్షణా సమయంలో శిక్షణార్థులకు ఉపయుక్తమయ్యేది?
ఎ) సమగ్ర పథకం బి) వార్షిక ప్రణాళిక సి) మొదటి రెండూ డి) పాఠ్య పథకం

25. విద్యార్థులకు తోడ్పడే పుస్తకం?
ఎ) అధ్యాపక దర్శిని బి) కృషి పుస్తకం సి) మొదటి రెండూ డి) పాఠ్య పథకం

26. ఏ పాఠ్యాంశం ద్వారా పూర్వ సంస్కృతి సంప్రదాయాలు తెలుస్తాయి?
ఎ) చల్లులారగించుట బి) కవల పిల్లలు సి) నిగమశర్మ అక్క డి) ఇవేవీ కాదు

27. 'ఝషం' ఏ పదానికి అర్థం?
ఎ) చాప బి) చేప సి) మస్తకం డి) కప్ప

28. పాఠ్య పుస్తకాన్ని ఎన్ని పీరియడ్లలో పూర్తి చేయడానికి అనువుగా రూపొందించాలి?
ఎ) 220 బి) 190 సి) 200 డి) 150

29. స్వాతంత్ర్యానికి పూర్వం పాఠ్యపుస్తకాల ప్రచురణ ఎవరి ఆధీనంలో ఉండేది?
ఎ) ప్రైవేటు ప్రచురణ కర్తలు బి) ఆంగ్ల పాలకులు
సి) తెలుగు అకాడమీ డి) రాష్ట్ర సాహిత్య అకాడమీ

30. క్షుణ్ణ పఠనానికి ఉద్దేశించింది?
ఎ) పద్యవాచకం బి) ఉపవాచకం సి) ప్రధాన వాచకం డి) అధ్యాపక దర్శిని

31. ముఖయంత్రంలోని అవయవాలకు అలసట కలిగించే పఠన పద్ధతి?
ఎ) ప్రకాశ పఠనం బి) బాహ్య పఠనం సి) మొదటి రెండూ డి) మౌన పఠనం

32. 'ఉపవాచకం' ఏ పఠనానికి ఉద్దేశించినది?
ఎ) క్షుణ్ణ పఠనం బి) ప్రకాశ పఠనం సి) బాహ్య పఠనం డి) విస్తార పఠనం

33. పాఠశాల నుంచి సమస్యకు పరిష్కారం?
ఎ) పద్య వాచకం బి) కృషి పుస్తకం సి) గద్య వాచకం డి) అధ్యాపక దర్శిని

34. మన పాఠ్య పుస్తకాలకు ఒరవడి కావాల్సిన పుస్తకం?
ఎ) చందమామ బి) బాలమిత్ర సి) వనితా జ్యోతి డి) ఆంధ్రభూమి

35. ఉపాధ్యాయుడు బోధించిన పాఠ్యాంశానికి పరిపృష్టి లేదా పునర్బలనం చేకూర్చే సమస్త కృత్యాలు ఎందులో చేరతాయి?
ఎ) పునర్విమర్శ బి) చర్చ సి) ఇంటిపని డి) ప్రదర్శనం

## సమాధానాలు

1) సి 2) సి 3) ఎ 4) బి 5) సి 6) డి 7) బి 8) ఎ 9) ఎ 10) బి 11) బి 12) ఎ 13) డి 14) సి 15) సి 16) ఎ 17) సి 18) బి 19) డి 20) డి 21) ఎ 22) ఎ 23) సి 24) డి 25) బి 26) ఎ 27) బి 28) డి 29) ఎ 30) సి 31) సి 32) డి 33) బి 34) ఎ 35) సి